జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 26-6-2025


# ఖాకిలకే రక్షణ కరువా..?

- మద్యం మత్తులో ఇద్దరు యువకులు కానిస్టేబుల్ పై దాడి
- లా అండ్ ఆర్డర్ పై యువతకి అవగాహన ఉందా..? లేదా..?



మల్లాపూర్ జూన్ 25,ప్రజాజ్యోతి: ఖాకిలకు రక్షణ కరువైంది అనే విధంగా ఆదివారం మండలంలో జరిగిన ఓ ఘటన ఆలస్యంగా వెలుగు వచ్చింది. విధినిర్వానాలో భాగంగా మండలంలోని రాఘవపేట గ్రామంలో విధులు నిర్వతీస్తున్న ఓ కానిస్టేబుల్ పై మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు దాడి చేశారు.ఈ మేరకు మండలంలో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ పై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు మల్లాపూర్ ఎస్సై కే.రాజు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి..

మిగతా 10లో...



వనమహోత్సవం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు

## చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల్ టౌన్,జూన్ 25,(ప్రజాజ్యోతి): బుధవారం రోజున జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, శానిటేషన్, సీజనల్ వ్యాధులు,ఇందిరమ్మ ఇండ్లు,అదనపు కలెక్టర్ బిఎస్ లత, కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

మిగతా 5లో...

# కార్మిక శాఖలో దళారుల హవా..






- అనర్హులకు లేబర్ కార్డులు - ఫైలు కదలాలంటే... పైసలు ఇవ్వాల్సిందే...
- విచ్చలవిడిగా లేబర్ కార్డుల జారి - సమయపాలన పాటించని అధికారులు, సిబ్బంది
- వేల రూపాయలు దండుకుంటున్న దళారులు, సిబ్బంది - పట్టించుకోని ఉన్నతాధికారులు

6 లో..

హుజురాబాద్, జూన్ 25, ప్రజా జ్యోతి : అక్రమాలకు పెట్టింది పేరుగా హుజురాబాద్ అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ మారిపోయిందా...? అధికారులు, దళారులు కలిసి అక్రమాలకు అడ్డగా మార్చారో తెలియదు గాని, అసిస్టెంట్ లేబర్ కార్యాలయం అంటే పైసలు లేకపోతే పని జరగదు అనే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వారి అక్రమాలను అడ్డుకునే అధికారులు లేకపోవడంతో వారు ఇస్తానుసారంగా వ్యవహరిస్తూ కూలి నాలి చేసి దుర్భర జీవితాలు అనుభవిస్తున్న పేదల నుండి వేల రూపాయలు దండుకుంటున్నారు. అది చాలదన్నట్లు కార్యాలయానికి వచ్చే వారిపట్ల దళారులు అసభ్యంగా ప్రవర్తిస్తూ వారి మనోభావాలను సైతం దెబ్బతిస్తున్న సంఘటనలు కోకోలుగా ఉన్నాయి. అయినప్పటికీ కార్మిక శాఖ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల పలువురు పలు విమర్శలు చేస్తున్నారు. గతంలో హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తిపై ఓ దళారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఆ విషయంపై సదురు బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన సందర్భాలు సైతం ఉన్నాయంటే వారి ఆగడాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కాయకష్టం చేస్తూ ఖాళీ కడుపులను నింపుకునేందుకు అనునిత్యం పోరాడే కష్టజీవులపై కనీసం కనికరం లేకుండా అటు అధికారులు, ఇటు దళారులు వారి జేబులు నింపుకునేందుకు వీరి పొట్ట కొడుతున్నారు. ఇదంతా బహిరంగంగా జరుగుతున్న ఉన్నతాధికారులు నోరు మెదపక పోవడం పట్ల పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.



## పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలి



**చొప్పదండి, జూన్ 25 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ హైదరాబాద్ లో నిర్వహించే ధర్నా కరపత్రంను ఆవిష్కరించారు. అనంతరం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ( డి.టి.ఎఫ్. ) రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జి.పి.ఎఫ్. అమౌంట్, సరెండర్ లీవు బిల్లు, టిఎస్ జి.ఎల్.ఐ., ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొదలగు పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇటీవల సర్దుబాటు చేయాలని ఇచ్చిన అసంబద్ధ ఉత్తర్వులను సవరించాలని ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు చొప్పున ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా సెక్షన్లను అనుసరించి ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. పాఠశాలల అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల,పర్యవేక్షక పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని,డైట్, బి.ఇడి. కళాశాలలో లెక్చరర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు. ఈ డిమాండ్లతో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 27 న ధర్నా కు ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు , విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ కానిగంటి రాజమౌళి మాట్లాడుతూ డి.ఏ.లు ,పి.ఆర్సీ. సుదీర్ఘ కాలం పెండింగ్ లో పెట్టడం సరికాదని అన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరుగుతున్న జీవన వ్యయాలకనుగుణంగా ఎప్పటికప్పుడు డి.ఏ.లు, వేతన సవరణ ను ఏలాంటి జాప్యం లేకుండా ఇవ్వాలని కోరారు.ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించడం చేయకుండా మండల విద్యాధికారి పోస్టు మంజూరు చేయాలని, సమగ్ర శిక్ష కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని, పార్ట్ టైం స్వీపర్ లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.మంత్రుల కమిటీతో జరిపిన చర్చలో భాగంగా ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (ఈ.హెచ్.ఎస్.) పథకాన్ని పరిమితి లేకుండా అన్ని రకాల వ్యాధులకు ఔట్ పేషెంట్ చికిత్సకు కూడా అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి.టి.ఎఫ్. రాష్ట్ర కౌన్సిలర్ సముద్రాల అంజయ్య, చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్, జిల్లా కౌన్సిలర్లు మోలుగురి శ్రీకాంత్ , ఎం.డి.షరీఫ్ పాఠశాలప్రధానోపాధ్యాయులు పైడిపల్లి లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పై పెయింటింగ్ పోటీలు



**చొప్పదండి, జూన్ 25 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మాధక ద్రవ్యాలకు వ్యతిరేఖంగా పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల అవగాహనపై పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెయింటింగ్ పోటీలో పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి బహుమతులు అందచేసారు. మాధక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సాంబరాజు, ఇంచార్జ్ మేడి శంబయ్య,కానిస్టేబుళు సృజన్‌కుమార్,అనిల్,ఖలీఫా తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో నగర అభివృద్ధి- పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత

### -ఫైళ్ళ కదలికలో వేగం పెంచాలి- అధికారుల్లో జవాబుదారీతనం ఉండాలి

### - నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, జూన్ 25, (ప్రజాజ్యోతి):**
నగరపాలక సంస్థ లోని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నగర సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి పమేలా సత్పతి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. నాళాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి వరద నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా చూడాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేసే వారిపై నిఘా ఉంచి జరిమానా విధించాలని సూచించారు. అవసరమైన చోట పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, వాటి నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూడళ్ళలో అభివృద్ధి పనులు, డివైడర్ల నిర్మాణం, మొక్కల పెంపకం, వాటి నిర్వహణ వాటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నగరంలోని పార్కులు, వాకింగ్ ట్రాక్స్ సమగ్ర నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలు నడిచేందుకు ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ లపై ఆక్రమణలు లేకుండా చూడాలని తెలిపారు. కాంట్రాక్టర్లకు షెడ్యూల్ ప్రకారం పారదర్శకంగా చెల్లింపులు జరగాలని అన్నారు.ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుండి హెల్ప్ లైన్ నంబర్లకు వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో ఫైళ్ల కదలికలో వేగం పెంచాలని, అధికారులు జవాబుదారితనంతో విధులు నిర్వహించాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కాల పరిమితి ముగిసిన పలు నిర్వహణ పనులకు టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్యకలాపాలు కొనసాగించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్సులు పొందని వారు సుమారు 9500 మంది ఉన్నట్లుగా సమాచారం ఉందని, వీరంతా ట్రేడ్ లైసెన్స్ పొందే విధంగా చూడాలని అన్నారు. నగరంలో ఎక్కడా అనధికార హోర్డింగ్ ఉండకూడదని అన్నారు. భవనాల నిర్మాణ సమయంలో మెటీరియల్ రోడ్ల పైన వేయకుండా చూడాలని తెలిపారు. అనుమతి లేకుండా రోడ్లను కటింగ్ చేస్తే జరిమానా విధించాలని అన్నారు. నివాసయోగ్యమైన భవనాలకు అనుమతి పొంది వాణిజ్యపరమైన అవసరాలకు ఉపయోగిస్తే వాటిని కమర్షియల్ గా మార్చాలని అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు వేణుమాధవ్, ఖాదర్ మొహినుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ సువార్త, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యాదగిరి, సంజీవ్ పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలకు ఆత్మీయ సన్మానం



**ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి), జూన్ 25:**
స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల – నగేష్ దంపతులు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దళిత సేవారత్న అవార్డును రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా బుధవారం ఎన్టీపీసీలోని సమతా గ్రంథాలయంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దుర్గం ప్రమీల – నగేష్ దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న హాజరై దుర్గం ప్రమీల – నగేష్ దంపతులకు స్వీట్ తినిపించి సావిత్రిబాయి పూలే, పెరియార్ జీవిత చరిత్ర పుస్తకాలను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గం ప్రమీల నగేష్ దంపతులకు దళితసేవా రత్న అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని మనసారా కోరు కుంటున్నామని తెలిపారు. దుర్గం ప్రమీల– నగేష్ దంపతుల లాగా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మెలగాలని సూచించారు. మనుషులుగా మానవత్వంతో ముందుకు సాగుతూ ఆపదలో ఉన్నటువంటి సాటి వారిని ఆదుకునే విధంగా ఉండాలని తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీతలు దుర్గం ప్రమీల – నగేష్ దంపతులు మాట్లాడుతూ తనకు సన్మానం చేసిన సమతా సైనిక దళ్ సమతా ఫౌండేషన్ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తామొక్కరికే సొంతం కాదని, తమతో కలిసి పనిచేస్తున్న, తమకు సహకరిస్తున్న సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులందరికీ చెందుతుందని తెలిపారు.ఈ అవార్డుతో సామాజిక బాధ్యత మరింత పెరిగిందని శక్తివంచన మేరకు సమాజ సేవలో ముందు ఉంటామని తెలిపారు. అవార్డు ఎంపికకు సహకరించిన డాక్టర్ లక్ష్మి దేవి నర్సయ్యకు పసుల రామ్మూర్తికి, అవార్డును అందజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాలు సిద్ధం చేసుకోవాలి

**-రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్ రెడీ చేయాలి -అభివృద్ధి పనులకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలి**

**-ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**

**- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్-25:-** రామగుండంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాలు సిద్ధం చేసుకోవాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రామగుండం నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు, పేదలకు ఇంటి నిర్మాణం పనులు చేపట్టేందుకు అనువైన భూములను గుర్తించి లెవెలింగ్ చేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అన్నారు.కార్పొరేషన్ పరిధిలో పేదలకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్ల స్థలాల పట్టాలను రెడీ చేయాలని అన్నారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉర్దూ పాఠశాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, నగర పాలక సంస్థ ఈఈ రామన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 27 నుండి సీసీకెమెరాల ద్వారా ట్రాఫిక్ చలాన్లు జారీ

**-నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటోమేటిక్ గా చలాన్లు-ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందే**

**-కరీంనగర్ నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



**కరీంనగర్ టౌన్,జూన్ 25,ప్రజాజ్యోతి:** రోడ్డు ట్రాఫిక్ నిబంధనలను సమర్థవంతంగా పర్యవేక్షించే లక్ష్యంతో ఈ నెల 27 నుండి కరీంనగర్‌లో సిసిటివి కెమెరాల ద్వారా ఆటోమేటిక్ గా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన చలాన్లు జారీ చేయనున్నట్లు కరీంనగర్ నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు,బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణ ప్రజలకు స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాలు జూన్ 27,నుండి పూర్తిగా అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు.ఈ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షిస్తామని, తదనుగుణంగా చలాన్లు జారీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ చర్యల యొక్క ప్రధాన లక్ష్యం పౌరుల భద్రతను పెంచడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించడం అని కమిషనర్ పేర్కొన్నారు.

**సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు:**

-ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్: ట్రాఫిక్ సిగ్నల్ దాటి ముందుకు వెళ్లడం.

-హెల్మెట్ లేకుండా డ్రైవింగ్: ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించకపోవడం.

-సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్: కారు నడుపుతున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించకపోవడం.

-రాంగ్-సైడ్ డ్రైవింగ్: వ్యతిరేక దిశలో డ్రైవింగ్.

-డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం: వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం. -ట్రిపుల్ రైడింగ్: ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం.

- అతివేగం,ర్యాష్ డ్రైవింగ్: చాలా వేగంగా లేదా ప్రమాదకరమైన వేగంతో వాహనాన్ని నడపడం.

పైన పేర్కొన్న ట్రాఫిక్ నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించినందుకు వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయబడతాయని కమిషనర్ హెచ్చరించారు.కరీంనగర్ నగర పౌరులు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి,ఇన్‌స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, ఖరీముల్లా ఖాన్,రమేష్,వెంకటేష్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీవన్ 11ఇంక్లైన్ ను తనిఖీ చేసిన డిఎంఎస్



**గోదావరిఖని , జూన్ 25(ప్రజా జ్యోతి):** ఎలక్ట్రికల్ డి ఎం ఎస్ కోమల్ చౌదరి సింగరేణి ఆర్జీవన్ జిడికె 11ఇంక్లైన్ ను తనిఖీ చేశారు.బుధవారం గని ఏజెంట్ కార్యాలయం,గనిలోని వివిధ సీమ్,ప్యానెల్,యంత్రాల వివరాలను ప్లాన్ల ద్వారా పరిశీలించారు.గని ఉత్పత్తి,ఉత్పాదకత,గనిలో తీసుకోవల్సిన రక్షణ చర్యలను వివరించారు.గని లోని 1వ సీమ్ ను తనఖి చేశారు.అనంతరం తగిన సలహాలు,సూచనలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ సి.శ్రీనివాస్,ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్,గని మేనేజర్ బి.మల్లేశం,ఇంచార్జి గ్రూప్ ఇంజనీర్ ఎ.ఓదెలు,రక్షణ అధికారి ఎం.మల్లేష్,గని పిట్ ఇంజనీర్ డి.రాకేష్,సెక్షన్ ఇంచార్జి వెంకటేష్,జిఎం ఎంసీఓఇంచార్జ్డి.రాకేష్,ఎలక్ట్రికల్‌సేఫ్టీఅధికా కె.కొమురయ్య,వెంటిలేషన్ అధికారి గని వర్క్స్ మెన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో అసిస్టెంట్ కుక్ దరఖాస్తుల ఆహ్వానం

**కొనరావుపేట:జూన్.25(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో బాలికల హాస్టల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతాయని జనవరి ఒకటి 2025 నాటికి 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసు ఉన్న మహిళ అభ్యర్థులు మాత్రమే విద్యార్హత కలిగిన వారు అర్హులు కావున అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తులను నేరుగా మండల విద్యాధికారి కొనరావుపేట కార్యాలయంలో సమర్పించలని దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ 27 జూన్ 2025. లోగా సమర్పించాలని మండల విద్యాధికారి మురళి నాయక్ తెలిపారు.

## మెడికల్ కళాశాలను పరిశీలించిన నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ యం సీ)సభ్యులు



**జగిత్యాల్ టౌన్,జూన్25, (ప్రజాజ్యోతి):**జగిత్యాల మెడికల్ కళాశాలను పరిశీలించిన నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ యం సీ)సభ్యులు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శివరాం ప్రసాద్. ఈ సందర్భంగా వారిని మధ్యాహ్నం మెడికల్ కాలేజీ వసతి గృహంలో కలిసి కళాశాల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వార్తలు వస్తున్నాయని బోధన బోధనేతర సిబ్బందిని నియమించాలని గతంలో వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సిబ్బంది నియామకం విషయంలో కోరడం జరిగిందని,ఇటీవల వైద్యశాఖ మంత్రి డా. రాజనర్సింహ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు,ఆ సమయంలో కూడా వైద్య కళాశాలకు సంబంధించి సమస్యలను వివరించారు అని అన్నారు. మెడికల్ కళాశాలలో వసతులు మెరుగుపరచాలని ఎన్ యం సీ వారు సూచించారని బుధవారం రోజున మెడికల్ కళాశాల ను వారు సందర్శించి తగు సూచనలు చేశారని,సీనియర్ వైద్యునిగా తన అభిప్రాయాన్ని కూడా తీసుకున్నారని అన్నారు.అంతకుముందు కలెక్టర్ సత్య ప్రసాద్ సీనియర్ ప్రిన్సిపాల్ సుల్తాన్, సైఫ్ ఎన్ యంసీ,డియంఈ తో సమీక్ష సమావేశం నిర్వహించాము అని అన్నారు.మెడికల్ కళాశాల కు రికగ్నిజేషన్ విషయంలో తన వంతుగా కృషి చేస్తానని ఈసందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.తెలంగాణ రాష్ట్ర డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శివరాం ప్రసాద్ జగిత్యాలకు రాగా వారిని మెడికల్ కాలేజీ అతిథి గృహంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.

## మహిళా పోలీస్ సిబ్బందికి హెపీవి క్యాన్సర్ వ్యాక్సినేషన్ పై అవగాహన సదస్సు




**జగిత్యాల టౌన్,జూన్ 25, (ప్రజాజ్యోతి):** మహిళలలో వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌ను ముందస్తుగా ఏవిధంగా గుర్తించడం, ఈ క్యాన్సర్ లు రావడానికి గల కారణాలు, ఈ క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా తీసుకోవలసిన హె పీ వి వ్యాక్సినేషన్ గురించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి సహకారంతో బుధవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో మహిళా పోలీస్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్లు మహిళల్లో సాధారణంగా వచ్చే రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ల గురించి అవగాహన కల్పించారు. క్యాన్సర్ స్క్రీనింగ్, వ్యాధి గుర్తింపు పద్ధతులు, ఆరోగ్యకర జీవన శైలి గురించి ప్రెజెంటేషన్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు గూడూరి హేమంత్ యంస్ ఐ యం ఏ ప్రెసిడెంట్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి ఎండీ ఐ యం ఏ సెక్రటరీ, డాక్టర్లు డాక్టర్ సి .పద్మిని కుమార్ ఎండీ డీజీవో, డా గూడూరి శ్రీలత, పోలీస్ కార్యాలయ ఏవో శశికళ, ఎస్.ఐ గీత, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూసాల వాటర్ ట్యాంక్ ను పట్టించుకోరా సార్



**సుల్తానాబాద్ జూన్ 25 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో గల వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి ట్యాంకుకు ఉన్నటువంటి మెట్లు విరిగిపోయినా, దానిని పట్టించుకోకపోగా ఐదు సంవత్సరాల నుండి ట్యాంకును శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వేసిన దాఖలాలు కూడా లేవని పూసాల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు ఉన్న వాటర్ ట్యాంక్ నిర్లక్ష్యానికి గురి అవుతుందని, తద్వారా పూసాల గ్రామ ప్రజలు వాటర్ ట్యాంక్ నుండి సరఫరా అయ్యే నీటిని త్రాగడంతో వివిధ రకాల రోగాలతో అస్వస్థకు గురి అయి బాధపడుతున్నారని, వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి, పూసాల లోగల వాటర్ ట్యాంకును శుభ్రపరచాలని, విరిగిన మెట్లను పునరుద్ధరించాలని కోరుతున్నారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

## అంగన్ వాడీల హామీలు నెరవేర్చకుంటే జూలై 09 నుండి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి**



**కోరుట్ల జూన్ 25 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ వాడీల హామీలు నెరవేర్చకుంటే జూలై 9 నుండి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి తెలిపారు. బుధవారం కోరుట్ల లో ఆమె మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల మేరకు అంగన్ వాడి ఉద్యోగులంతా సమ్మెలో చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఐసిడిఎస్ స్థాపించి 50 ఏళ్లు అవుతున్నా ఐసిడిఎస్ ను శాశ్వత సంస్థగా అంగీకరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసీడీఎస్ పై వివక్ష చూపుతున్నారని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో అంగన్ వాడి టీచర్లు, ఆయాల సమస్యల పరిష్కారానికి సమ్మె కు దిగుతున్నట్లు వివరించారు. అంగన్ వాడీ టీచర్ల, ఆయాల ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఐసిడిఎస్ ను శాశ్వత సంస్థగా ఏర్పాటు చేసి పూర్తి స్థాయి బడ్జెట్ కేటాయించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, 10 వేల పెన్షన్, గ్రాట్యూటీ పిఎఫ్, ఈఎస్ఐ, అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు అందజేసి అంగన్ వాడి టీచర్లు, ఆయాలకు ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించాలన్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ బోనగిరి నరేష్ కు సమ్మె నోటీసు అందజేశారు.

## చలో నిజామాబాద్ కిసాన్ సమ్మేళనంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా పాల్గొను. ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన జిల్లా బిజెపి నాయకులు



**జగిత్యాల టౌన్ జూన్ 25 ప్రజా జ్యోతి:** జగిత్యాల బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిజాంబాద్ లో జాతీయ పశు బోర్డు కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న రైతు సమ్మేళనం ఆహ్వాన పత్రికను. బుధవారం ఆవిష్కరించిన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు బీజేపీ నాయకులతో కలిసి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతుల దశాబ్ద కల సాకారం మైన సందర్భంగా ఈనెల 29న నిజామాబాద్ లో జాతీయ పశు బోర్డు కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి, మరియు రైతు సమ్మేళనం లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా పాల్గొంటారని ఈ కార్యక్రమానికి జిల్లాలోని రైతులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారి కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాలువల తిరుపతి, జిల్లా నాయకులు రాగిల్ల సత్యనారాయణ, సుంకేట్ దశరథ రెడ్డి జిల్లా కార్యాలయం కార్యదర్శి జుంబర్తి దివాకర్ పట్టణ అధ్యక్షులు కోక్కు గంగాధర్ మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్ , ఆముద రాజు సిరికొండ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల సర్కిల్ కార్యాలయంలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**- రికార్డ్ బుక్స్, పెండింగ్ కేసుల పరిశీలన**





**కోరుట్ల జూన్ 25 ప్రజాజ్యోతి ప్రతినిధి:** వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సందర్శించి రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు, ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు. సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్ వోపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని, 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సురేష్ బాబుకి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సి సి కెమెరాల ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామ%శీ%లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఆవరణలో ఎస్పీ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్సై లు శ్రీకాంత్, శ్యామ్ రాజ్, నవీన్, రామచంద్రం, సుప్రియ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వనమహోత్సవం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**





**జగిత్యాల్ టౌన్,జూన్ 25,(ప్రజాజ్యోతి):**
బుధవారం రోజున జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, శానిటేషన్, సీజనల్ వ్యాధులు,ఇందిరమ్మ ఇండ్లు,అదనపు కలెక్టర్ బిఎస్ లత, కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 48లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు.ప్రతి శాఖ మొక్కలు నాటడం కొరకు స్థలాల ఎంపిక జూన్ 30 వరకుపూర్తి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్, కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. 2 మీటర్ల ఎత్తు ఉండేటట్లు చూడాలన్నారు.అదేవిధంగా విద్యుత్ వైర్లు స్తంభాల కింద మొక్కలు నాటడానికి వీలులేదని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ ఇచ్చిన కొలతల ప్రకారం ఉండేటట్లు ముగ్గులు పోయించాలి పనులు వేగవంతం చేయించాలి రాష్ట్రంలోనే మన జిల్లా ముందుండేలా చూడాలని ఆగస్టు 15 వరకు పూర్తి కావాలని అధికారులకు ఆదేశించారు.జిల్లా పంచాయతీ శాఖ అధికారి. శానిటేషన్ ప్రతి మండలంలో గ్రామాలలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని గ్రామపంచాయతీ సెక్రెటరీ గ్రామాలలో వార్డ్ వార్డులకు ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా డాక్టర్ లో తడి చెత్త పొడి చెత్త ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కు పంపించాలి. ఉండేలా నీటి నిల్వలు చోట ఆయిల్ బాల్ బ్లీచింగ్ పౌడర్ చూడాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అలాగే గ్రామాలలో ఆశ వర్కర్లకు ఇంటింటి ఫీవర్ సర్వే లు చేయాలని వ్యాధులకు సంబంధిత మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.మున్సిపల్ అధికారులకు వన మహోత్సవం ఇందిర ఇండ్లు శానిటేషన్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించాడు ఆట నిలిచి ఉన్న వార్డులలో ఆయిల్ బాల్స్ శానిటేషన్ తప్పకుండా ఏర్పాట్లు చూడాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**బీర్ పూర్, జూన్ 25, (ప్రజాజ్యోతి):**
బీర్ పూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయలను, 50 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 50 లక్షల 5 వేల రూపాయల విలువగల చెక్కులను బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. **అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..** రోళ్లవాగు ప్రాజెక్ట్ పూర్తికి నిరంతరం కృషి చేస్తా అని అన్నారు. అటవీ పర్యావరణ అనుమతుల విషయం లో ఆలస్యం కారణంగా రాష్ట్ర ,కేంద్ర స్థాయి ఉన్నత స్థాయి అటవీ అధికారులు సువర్ణ,త్రినాథ రావు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది అని ఎంపీ అరవింద్ దృష్టికి కూడా విషయాన్ని తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇరిగేషన్ డి ఈ, ఇ ఈ, రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ సెక్రటరీ రవి నాయక్ ఐఎఎస్ నీ కలిశానని తెలిపారు. త్వరలో స్పష్టత వస్తుందని అన్నారు.బీర్ పూర్ మండలానికి నాణ్యమైన వైద్యం కోసం1 కోటి 50 లక్షలతో హాస్పిటల్ నిర్మాణం,బాలికల కోసం కస్తూర్బా గాంధీ విద్యలయం మంజూరు శాశ్వత భవన నిర్మాణం కోసం త్వరలో నిధులు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. బీర్ పూర్ మండలంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు రాష్ట్రంలోనే అత్యధిక స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాలకు మంజూరుకు కృషి చేస్తాను అని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి సంక్షేమం నిరంతరం కొనసాగుతుంది. పాఠశాలలో ఏకరూప దుస్తులు మహిళ సంఘాల ఆధ్వర్యంలో రూపొందుతున్నాయి. మహిళ సంఘాల ఆర్థిక బలోపేతం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గురుకుల విద్యార్థుల కోసం నాణ్యమైన భోజనం కోసం హాస్టల్ లలో డైట్ ఛార్జీలను పెంచడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో లచ్చాలు, పాక్స్‌చైర్మన్‌నవీన్ రావు,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఉప సర్పంచ్ లు, నాయకులు,కార్యకర్తలు, అధికారులు, మహిళలు, పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి




**కోరుట్ల జూన్ 25 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, ప్రజల సమస్యల పట్ల సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపునిచ్చారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్ లో బుధవారం 11,వ మహాసభ ఘనంగా నిర్వహించారు. సిపిఐ కార్యాలయం ముందు పార్టీ పతాకాన్ని ఎగరవేసి, తదుపరి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను హతమారుస్తున్నారని ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధంలో అమెరికా పాత్ర పై భారత్ మాట్లాడాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి నూతన పింఛన్లు వెంటనే ఇవ్వాలని తీర్మానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా స్వచ్ఛందంగా సర్పంచ్ ఎంపీటీసీ కౌన్సిలర్ల ఎన్నికలలో పోటీ చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు మహమ్మద్ మౌలానా, ఎండి ముక్రం, సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, పట్టణ కార్యదర్శి ఏ.రాధ, తిప్పర్తి రమేష్, మ్యాదరి గణేష్, మహమ్మద్ అలీ, చింతకింది గణేష్, అశోక్, దాసరి మనోహర్, జాగిలం భూమయ్య, అందే వంశీకృష్ణ, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో తెలంగాణ రాష్ట్ర తరపున ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోరుట్ల,మెట్ పల్లి ప్లేయర్స్




**కోరుట్ల జూన్ 25 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ఉత్తరాఖండ్ రాష్ట్రంలోనీ హరిద్వార్ లో 24,25 తేదీల్లో జరిగిన 42 వ జూనియర్, 39 వ సబ్ జూనియర్ క్యూర్గి జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ లో కోరుట్ల పట్టణానికి చెందిన కొండ్ర ధన్విన్ , మెట్పల్లి పట్టణానికి చెందిన ఆకోజి దేవాంశ్, బిజ్జారాపు సాన్విత్ లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సబ్ జూనియర్ విభాగంలో పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ను జాతీయస్థాయిలో సాధించడం జరిగిందని నేషనల్ కోచ్ మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు మాస్టర్ నావనంది రమేష్ ఈ సందర్భంగా తెలియజేశారు. ప్లేయర్స్ ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కురువ శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ముఠా శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి సంతోష్ కుమార్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల గంగారావు లు అభినందించారు . ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ పి రాజేందర్ , సతీష్, రాహుల్, దీక్షిత అమిత్య , జశ్వంత్ లు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం బి కర పత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల,జూన్ 25, (ప్రజాజ్యోతి):** జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ పేద విద్యార్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్ వారి ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ లో ఉచిత శిక్షణ కు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ విడుదల చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యుల్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా, హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు %ష్ట్రజూ:7/౦ర్బసఎఎఱఅతీఎశ్రీవ.ఎశీ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే జులై 7 వరకు దరఖాస్తు జేసుకోవలసిందిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 2025 జూలై 13 రోజున ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుంది.ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు 10 నెలల పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావునా అర్హులైన జిల్లా అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కలపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె రాజ్ కుమార్, ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా శాఖ డైరెక్టర్ జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్

**మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పోలీసుల అవగాహన కార్యక్రమాలు**



**జగిత్యాల,జూన్ 25, (ప్రజాజ్యోతి):**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా లో ఉన్న వివిద పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు.విద్యార్థుల మధ్య పోటీలు నిర్వహించడం ద్వారా మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన పెరుగుతుంది.ఈ యొక్క స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ విద్యార్థులు మాదక ద్రవ్యాల వినాశక ప్రభావాలపై ప్రబలంగా తమ ఆలోచనలు పోస్టర్ల రూపంలో, నినాదాల ద్వారా వ్యక్తం చేశారు. అవగాహన కలిగించే శైలి, సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన ఉత్తమ స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ లను ఆయా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ లు ఎంపిక చేసి జిల్లా కార్యాలయానికి పంపించడం జరుగుతుంది ఎంపికైన ఉత్తమ పోస్టర్లు జిల్లాలో నిర్వహించబోయే ముఖ్య కార్యక్రమంలో ప్రదర్శించబడతాయి అంతే కాకుండా జిల్లా ఎస్పి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

# కార్మిక శాఖలో దళారుల హవా

- **అనర్హులకు లేబర్ కార్డులు - ఫైలు కదలాలంటే... పైసలు ఇవ్వాల్సిందే...**
- **విచ్చలవిడిగా లేబర్ కార్డుల జారి - సమయపాలన పాటించని అధికారులు, సిబ్బంది**
- **వేల రూపాయలు దండుకుంటున్న దళారులు, సిబ్బంది - పట్టించుకోని ఉన్నతాధికారులు**




**హుజురాబాద్, జూన్ 25, (ప్రజా జ్యోతి :** అక్రమాలకు పెట్టింది పేరుగా హుజురాబాద్ అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ మారిపోయిందా...? అధికారులు, దళారులు కలిసి అక్రమాలకు అడ్డగా మార్చారో తెలియదు గాని, అసిస్టెంట్ లేబర్ కార్యాలయం అంటే పైసలు లేకపోతే పని జరగదు అనే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వారి అక్రమాలను అడ్డుకునే అధికారులు లేకపోవడంతో వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కూలి నాలి చేసి దుర్భర జీవితాలు అనుభవిస్తున్న పేదల నుండి వేల రూపాయలు దండుకుంటున్నారు. అది చాలదన్నట్లు కార్యాలయానికి వచ్చే వారిపట్ల దళారులు అసభ్యంగా ప్రవర్తిస్తూ వారి మనోభావాలను సైతం దెబ్బతీస్తున్న సంఘటనలు కోకోల్లుగా ఉన్నాయి. అయినప్పటికీ కార్మిక శాఖ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల పలువురు పలు విమర్శలు చేస్తున్నారు. గతంలో హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తిపై ఓ దళారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఆ విషయంపై సదురు బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన సందర్భాలు సైతం ఉన్నాయంటే వారి ఆగడాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కాయకష్టం చేస్తూ ఖాళీ కడుపులను నింపుకునేందుకు అనునిత్యం పోరాడే కష్టజీవులపై కనీసం కనికరం లేకుండా అటు అధికారులు, ఇటు దళారులు వారి జేబులు నింపుకునేందుకు వీరి పొట్ట కొడుతున్నారు. ఇదంతా బహిరంగంగా జరుగుతున్న ఉన్నతాధికారులు నోరు మెదపక పోవడం పట్ల పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

**- అనర్హులకు లేబర్ కార్డులు:** భవన నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి ఒక్క కార్మికునికి లేబర్ కార్డులు అందజేయాల్సి ఉంటుంది. లేబర్ కార్డు పంపిణీ చేసినందుకు తాపీ కార్మిక, భవన నిర్మాణ కార్మిక సంఘాల డిక్లరేషన్ కచ్చితంగా ఉండాల్సిన నిబంధన ఉన్నప్పటికీ కార్మిక శాఖ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోకుండా వారి ఇష్టానుసారంగా అనర్హులకు లేబర్ కార్డులను ఇస్తున్నారు. లేబర్ కార్డు దరఖాస్తు చేసుకునేందుకు 110 రూపాయలు ఖర్చు చేసి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే సదుపాయం ఉన్నప్పటికీ ఈ విషయంపై అవగాహన లోపం ఉన్న వ్యక్తులను ఆసరాగా చేసుకుని ఒక్కో కార్డుకు సుమారు 1000 నుండి 3000 రూపాయల వరకు వసూలు చేస్తూ దళారులు జేబులు నింపుకుంటున్నారు.

**- ఫైలు కదలాలంటే... పైసలు ఇవ్వాల్సిందే...**కార్మిక శాఖ ఆధ్వర్యంలో లేబర్ కార్డుదారులు సాధారణంగా మరణించిన, ప్రమాదవశత్తు మరణించిన, వివిధ ప్రమాదాల కారణంగా అంగవైకల్యం ఏర్పడిన వారికోసం ప్రభుత్వాలు పరిహారం అందజేస్తుండడంతో ఇదే అదునుగా భావించిన దళారులు, అధికారులు లబ్దిదారుల వద్ద నుండి వేలల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. వారి వద్ద నుండి డబ్బులు అందకపోతే వారి ఫైళ్లను ముందుకు సాగనివ్వడం లేదు. ఇదంతా సహాయ కార్మిక అధికారి సమక్షంలో జరుగుతున్న ఉన్నతాధికారులు సదరు అధికారిపై చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు ప్రజల్లో వెలువెత్తుతున్నాయి. గతంలో ఈ సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో దరఖాస్తులు బుట్టదాకైన సందర్భాలు ఎన్నో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

**- దళారులదే హవా...**సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో దళారులదే హవా కొనసాగుతుంది. ఈ సహాయ కార్మిక కార్యాలయం పరిధిలో హుజురాబాద్ తో పాటు జమ్మికుంట, ఇల్లందకుంట వీణవంక, శంకరపట్నం, సైదాపూర్ మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులతో పాటు వివిధ రంగాల్లో పనిచేసే కార్మికుల సైతం లేబర్ కార్డులను అందజేశారు. లేబర్ కార్డుల ద్వారా పరిహారం ఎక్కువ మొత్తంలో అందడంతో దళారులు వారి చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇటీవల హుజురాబాద్ పట్టణానికి చెందిన ఓ లబ్ధిదారుని పట్ల సైదాపూర్ మండలానికి చెందిన పైరవీకారుడు అసభ్యంగా మాట్లాడడంతో వివాదం చోటుచేసుకుంది. ఈ వివాదం పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లినప్పటికీ కొంతమంది పెద్దమనుషుల జోక్యంతో సద్దు మణిగినట్లు సమాచారం.

**- ఎక్కువ మొత్తంలో పరిహారం రావడమే కారణమా...** లేబర్ కార్డులు పొందిన వారికి ఎక్కువ మొత్తంలో పరిహారం రావడమే దళారీ వ్యవస్థకు కారణమైందనే ఆరోపణలు డివిజన్ పరిధిలోని కార్మికులు చేస్తున్నారు. ప్రమాదవశత్తు మృతి చెందిన కార్మికునికి 6,30,038 రూపాయలు పరిహారంగా వస్తున్నదంతో అటు అధికారులు, దళారులు కలిసి సుమారుగా 2 లక్షల రూపాయలను లంచంగా తీసుకుంటున్నారని ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. సాధారణంగా మరణం సంభవిస్తే ఆ వ్యక్తికి 1,30,038 పరిహారం వస్తుండడంతో ఆ వ్యక్తి వద్ద నుండి 60 వేల రూపాయలను వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఇలా చెప్పుకుంటూ పోతే లేబర్ కార్డు దారిని కుమార్తె వివాహం, ప్రసవానికి సైతం పరిహారం అందుతుండడంతో ఆయా వ్యక్తుల వద్ద నుండి వేల రూపాయల డబ్బులను దళారులు, అధికారులు దండుకుంటున్నారు.

**- సమయపాలన పాటించని సిబ్బంది:** ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు సాధారణంగా ఉదయం 10 గంటలకు హాజరవుతుంటారు. కానీ సహాయ కార్మిక కార్యాలయంలో పనిచేసే అధికారితో పాటు సిబ్బంది సైతం 11 నుంచి ఒంటిగంట మధ్యలో ఎప్పుడైనా రావచ్చునే రూల్ ఉందేమో తెలియదు కానీ వారు మాత్రం ఏ రోజు సమయానికి హాజరైన దాఖలు లేవు. వివిధ దరఖాస్తులను సమర్పించేందుకు ఈ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఆ కార్యాలయం ముందు పడిగాపులు కాయాల్సి వస్తుంది. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు బహిరంగంగానే పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కార్మిక శాఖ ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారితో పాటు ఆ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# కళాకారుడికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన. పడాల అజయ్ గౌడ్.

**సుల్తానాబాద్, జూన్ 25(ప్రజా జ్యోతి):** ఓ నిరుపేద కళాకారుడుని గుర్తించి చలించిపోయిన ప్రజా ప్రతినిధి వెంటనే కళాకారున్ని సన్మానం చేసి, పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు మండలంలోని గర్రెపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకులు పడాల అజయ్ గౌడ్. వివరాలలోకి వెళ్తే సుల్తానాబాద్ పట్టణానికి చెందిన నిరుపేద కళాకారుడు వద్లూరి శ్రీనివాస్ తన యొక్క మంగలి వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నాడు. అంతేకాకుండా కళాకారునిగా, వద్లూరి శ్రీనివాస్ కు మంచి నైపుణ్యం ఉంది. మంగలి వృత్తితో జీవనోపాధి గడవక పోవడంతో చలించిపోయిన బడుగు బలహీన వర్గాల నాయకులు పడాల అజయ్ గౌడ్ వద్లూరి శ్రీనివాసును, ఆదుకోవాలని తన నివాసంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడంతో పాటు వద్లూరి శ్రీనివాసును, ఆప్యాయతతో శాలువాతో ఘనంగా సన్మానించారు. పడాల అజయ్ గౌడ్ నిరుపేద కళాకారున్ని



ఆదుకోవడంతో మండలం వ్యాప్తంగా ప్రశంశలు అందుకుంటున్నారు.

# స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత బంగారు భిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు**

**పెద్దపల్లి జిల్లా జడ్జి కుంచల సునీత**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్ 25::** స్వచ్ఛమైన సమాజానిర్మానానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా జడ్జి కుంచల సునీత అన్నారు బుధవారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా వాల్పోస్టర్ ను రిలీజ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా జడ్జి కుంచల సునీత మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాల న్నారు. మత్తు పదార్థాలను పాఠశాల కళాశాలల్లో గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత బంగారు భిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి, ఇతర మత్తు



పదార్థాలు విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ అథటిక్స్ సెక్రటరీ స్వప్న రాణి తోపాటు న్యాయవాదులు పలువురు పాల్గొన్నారు.

# ముదిమాణిక్యం ఎక్స్ రోడ్డులో ఇసుక ట్రాక్టర్ కారు ఢీ

**- గాల్లో కలిసే ప్రాణాలకు త్రుటిలో తప్పిన ప్రమాదం**

**- ఇసుక సరఫరాలో అత్యుత్సాహం చూపిస్తున్న ట్రాక్టర్ల ఓనర్లు.. - నిబంధనలు గాలికి వదిలేసి ప్రాణాలతో చెలగాటం**

**- మైనర్ లతో డ్రైవింగ్.. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలంటున్న మండల ప్రజలు**



**చిగురుమామిడి జూన్ 25,(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ మోయతుమ్మెద వాగు రిచ్ నుండి వివిధ గ్రామాలకు తరలిస్తున్న ఇసుక అక్రమమా,సక్రమమా తెలియక మండల ప్రజలు రోడ్లు ఎక్కాలంటే భయాందోళనకు గురవుతున్నారు.అనుభవం లేని డ్రైవర్లు, లైసెన్స్ లేకుండా,చట్టాన్ని అతిక్రమిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతూ మితిమీరిన వేగం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతుంది.వేగంగా దూసుకొస్తున్న వాహనాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో..? అన్న అభద్రతాభావంతో రోడ్డు ఎక్కాలంటే ప్రజలు,ప్రయాణికులు బిక్కుబిక్కుమంటున్నారు. ఓ పక్క గ్రానైట్ లారీలు, మరో పక్క టిప్పర్లు, అతివేగంతో దూసుకొస్తున్న ఇసుక ట్రాక్టర్లతో ప్రాణాలను హరి చేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం ఎక్స్ రోడ్ వద్ద అతివేగంతో వస్తున్న ఇసుక ట్రాక్టర్ కరీంనగర్ నుండి కోహెడ వెళ్తున్న కారు రెండు అతివేగంతో ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో రెండు వాహనాలు డ్యామేజ్ కాగా, అందులో ప్రయాణిస్తున్న వారికి త్రుటిలో ప్రమాదం తప్పడంతో అటు పోలీసులు ఇటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.గతంలోనూ వాహనాలు బోల్తా పడిన సంఘటనలతోపాటు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.ఇందిరమ్మ ఇళ్లకు వందలాది ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తుండడంతో ఏ వాహనం ఎటు వెళ్తుందో తెలియక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక వాహనదారులు చెవిలో ఎయిర్ ఫోన్స్, ఫోన్ బ్లూటూత్,పెట్టుకుని మరీ డ్రైవింగ్ చేస్తున్నాడంతో వెనకాల వచ్చే వాహనాలను పసిగట్టలేకపోతున్నారు. పోలీసులు రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా ట్రాక్టర్ యజమాన్యాలకు డ్రైవర్లకు అవగాహన కల్పించి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే అన్ని చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.




# సింగరేణి ఆర్జీ1లో ఫిట్టర్,ఎలక్ట్రిషియన్ పోస్టులకు కౌన్సిలింగ్

**గోదావరిఖని , జూన్ 25(ప్రజా జ్యోతి):** సింగరేణి ఆర్జీ1 ఏరియా కు



సంబంధించిన ఎలక్ట్రీషన్,ఫిట్టర్,సర్ఫేస్ పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.బుధవారం స్థానిక జీఎం కార్యాలయం లో కమిటీ అధికారులు యస్ఓటు జీయం గోపాల్ సింగ్,ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు,ఏజీఎం ఐఈడి ఆంజనేయులు,పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సమక్షంలో ఈ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఆర్జీ1 ఏరియాకు సంబంధించిన వివిధ గనుల ఫిట్టర్ లు,ఎలక్ట్రిషియన్ ఉద్యోగులు హాజరయ్యారు.మెత్తం ఫిట్టర్ సర్ఫేస్ పోస్టులకు గాను 47 మంది దరఖాస్తు చేసుకోగా సినియారిటీ ప్రాతిపదకన 8పోస్టులను ఇచ్చారు.ఎలక్ట్రిషియన్ పోస్టుల కోసం 44 మంది దరఖాస్తు చేసుకోగా 7 పోస్టులను సినియారిటి ప్రాతిపదకన భర్తీ చేశారు.వీరికి సీనియారిటీ ఆధారంగా సర్ఫేస్ పోస్టులను ఇచ్చారు.కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా కమిటీ అధికారుల సమక్షంలో నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ పిఎ ఎం.డి.ఫిరోజ్ ఖాన్,సీనియర్ అసిస్టెంట్ అన్వేష్, వివిధ గనుల ఫిట్టర్ ఎలక్ట్రిషియన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**సింగరేణి జేపిసీ నాయకులు**

**గోదావరిఖని , జూన్ 25(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న



కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని సింగరేణి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో సింగరేణి జేఏసీ సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొత్త లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని,ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా సింగరేణి లో కొత్త గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయాలని కుటిల ప్రయత్నాలు చేస్తూనే ఆరోపించారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ తలపెట్టిన ఈ సమ్మెను సింగరేణి కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలుకోరారు.ఈసమావేశంలోఏఐటియుసి,ఐఎన్టీయుసి,సిఐటియు, టిబిజికెఎస్,ఐఎఫ్టీయు సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య,ధర్మపురి,తుమ్మల రాజారెడ్డి,మిర్యాల రాజిరెడ్డి,కే.విశ్వనాథ్ తో పాటు జేఏసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవునికి సలామ్

**- అత్యవసర సమయంలో చాలా అరుదైన రక్తన్ని దానం చేసిన మస్జీద్ మౌజాన్ మహమ్మద్ అలిముద్దీన్**

**- అన్ని వేళలా మేమున్నాం అంటూ రక్త దానాల్లో దూసుకుపోతున్న కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు**

**కోరుట్ల జూన్ 25 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల కు చెందిన నిండు గర్భిణీ



ప్రసూతి నిమిత్తం అత్యవసర పరిస్థితుల్లో మెట్ పెల్లి పట్టణ ప్రయివేట్ ఆసుపత్రిలో చాలా అరుదుగా దొరికే ఓ నెగెటివ్ రక్తం అవసరం ఉండగా వారి బంధువులు కోరుట్ల సోషల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆమెర్ ఖాన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి గంగంపేట మస్జీద్ ఏ మొహమ్మదియ మౌజాన్ అలీముద్దీన్ ని రక్త దానం చెయ్యమని కోరగా వెంటనే సానుకూలంగా స్పందించి కోరుట్ల నుండి మెట్ పెల్లి రక్తనిధికి వెళ్లి రక్త దానం చెయ్యడం జరిగింది.రక్త దానం చేసిన అలీముద్దీన్ ని కోరుట్ల బ్లడ్ డోనార్స్ సొసైటీ సభ్యులు జగిత్యాల సమాజిక కార్యకర్త రియాజుద్దీన్, షా ఖాన్ షాను,తదితరులు అభినందించారు

## దొమ్మటి తిరుపతికి ఘన సన్మానం



**కార్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 25:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామానికి చెందిన దోమ్మటి తిరుపతి ఇటీవల టీజీ పిఎస్సి విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో ఉద్యోగాన్ని సాధించాడు ఈయనను ఆయన చిన్ననాటి స్నేహితులు మల్యాలగ్రామానికి చెందిన బసవత్తుల జ్ఞానేంద్ర చారి ముద్దసాని శ్యామ్ శాలువలతో బుధవారం రోజున ఘనంగా సత్కరించారు.

## కాంగ్రెస్ పార్టీ రైతులకుబోనస్ ఇవ్వకుండా సంబరాలు

**బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యు కుమార్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 25:**కాంగ్రెస్ పార్టీ రైతులకు



ఇస్తామన్న బోనస్ ఇవ్వకుండా సంబరాలు చేసుకుంటుందని బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యు కుమార్ విమర్శించారు కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం సిద్ధ శుద్ధి ఉన్న ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు హామీలను అమలు చేయకుండా సంబరాలు చేయడాన్ని ఆయన విమర్శించారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కరించాలి

**విద్యార్థులకు వెంటనే బ్రేక్ ఫాస్ట్ ప్రారంభించాలి.**

**విద్యాశాఖ మంత్రి ని నియమించాలి**

**బిఆర్ఎస్వి నాయకులు జవ్వాజి అనిల్**

**ఇల్లందకుంట,జూన్25( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలు



ప్రారంభమై రెండు వారాలు గడుస్తున్న విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందించడం లేదని మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు సరిపడా భోజనం, కూరలు అందించడం లేదని బిఆర్ఎస్వి నాయకులు జవ్వాజి అనిల్ ఆరోపించారు. బుధవారం బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలం చిన్న కోమటిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను బిఆర్ఎస్వి తలపెట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా సందర్శించడం జరిగిందని పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు విద్యార్థులను అడిగి తెలుసుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఈ ప్రభుత్వం పాఠశాలల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు ప్రభుత్వం ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఏంటని ప్రశ్నించారు. పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని టాయిలెట్స్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వంలో విద్యార్థులు పాఠశాల కు రాగానే రాగిజావను అందించేవారని కానీ ఈ ప్రభుత్వంలో, ఇప్పటికే పాఠశాల ప్రారంభమై 14 రోజులు గడుస్తున్న బ్రేక్ ఫాస్ట్ అందించడంలో విఫలమయ్యారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ లు ఉండేవని ఆ కమిటీల ద్వారా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారమయ్యేవని కానీ ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళా సంఘాల సీఏ లకు బాధ్యతలు అప్ప చెప్పి చేతులు దులుపుకున్నారన్నారని అన్నారు. గత ప్రభుత్వం కల్పించిన వసతులు తప్ప ఈ ప్రభుత్వం ఎలాంటి వసతులు కల్పించలేదని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సమస్యలు ఇలానే ఉంటే బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్వి నాయకులు చింతల కౌశిక్, మహంకాళి రాజు, రంజిత్, శేషు,ప్రశాంత్, వెనిశెట్టి నాగరాజు, మూడేడ్ల సుమన్ ఇతర నాయకులు పాల్గొన్నారు..

## టి యు డబ్ల్యూ జే యు జిల్లా ఉపాధ్యక్షుడు బా లే శివప్రసాద్ కు ఘన సన్మానం

**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 25:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊసన్న పల్లె గ్రామానికి చెందినబాలే శివప్రసాద్ మండల సూర్య దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్నాడు ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యూ జేయు జర్నలిస్టు యూనియన్ ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈయన ఎన్నిక పట్ల విశ్వకర్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం రోజున శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు ధరణి మణికంఠ చారి ఉపాధ్యక్షులు రంగు సదానందం ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్ సహాయ కార్యదర్శి శ్రీ రామోజీ వెంకటేశ్వర్లు కార్యదర్శి సేపూరి కనుక చారి కోశాధికారి రావుల సంపత్ చారి గౌరవ సలహాదారుడు బొజ్జ వెంకటేశ్వర్లు ధరణి



బిక్షపతి సభ్యులు మునిగంటి దేవేంద్ర చారి కందుకూరి రాజన్న సేపూరి రవీంద్ర చారి కందుకూరి రవి కిరణ్ సేపూరి సుమన్ రంగు నారాయణ రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలి

**-తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు**

**కాలువ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 25:**
విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు మండల విద్యాధికారి సిరిమల మహేష్ సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్తె రాజారాం ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రిని వారి చేతులమీదుగా



బుధవారం రోజున అందజేశారు 17 మంది విద్యార్థులు ఉండగా ఆ సంఖ్యను 35 మందికి పెంచిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్ సునీత ఉపాధ్యాయులు సిహెచ్ విజయ్ కుమార్ శ్రీలత చైర్ పర్సన్ టీ మౌనిక తదితరులు పాల్గొన్నారు .

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి ఘనంగా సత్కరించిన వాసాల రాజు

**ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేయించిన మంత్రికి ధన్యవాదాలు**

**చిగురుమామిడి జూన్ 25 (ప్రజా జ్యోతి):**
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ పరిధిలో లా కాలేజ్, హుస్నాబాద్ నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కాలేజ్ ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసాల రాజు,వాసాల శ్రీనివాస్,పిల్లి సంపత్,వాసాల భాస్కర్,బండి వెంకటేష్ లు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అన్నవరం వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన మంత్రిని కలిసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వాసాల రాజు పటేల్ మాట్లాడుతూ మంజూరైన రెండు కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్ ప్రారంభించాలని కేబినేట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా అభివృద్ధిలో వెనుకబడిన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పొన్నం ప్రభాకర్ మంత్రిగా చేపట్టినప్పటి నుండి అలుపెరుగని దీక్షతో



నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అభివృద్ధిలో పోటీ పడుతున్నారని చెప్పారు. గత పది సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లాకు ఒక్క విద్యాసంస్థ కూడా మంజూరు కాకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా కమిషన్ ఏర్పాటు చేసి విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పాడడం చాలా సంతోషించదగ్గ విషయమని రాజు పటేల్ తెలిపారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని రాజు పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. గత ప్రభుత్వం హామీలకే పరిమితమై రాష్ట్ర ప్రజలను వంచి మోసం చేసిందని పేర్కొన్నారు.

## పది' లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**ఇల్లందకుంట,జూన్25( ప్రజాజ్యోతి ):**
పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివి తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్పులు సాధించిన మొదటి 10మంది విద్యార్థులకు ఇల్లందకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ఘనంగా సన్మానించారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాశ్ చేతుల మీదుగా షీల్డ్స్, ఇంగ్లీష్ డిక్షనరీ బుక్స్ అందించారు. గణేష్, నవ్య శ్రీ, సంజన శ్రీ,పద్మ, శ్రీ చైతన్య,



రామ్ చరణ్, సాత్విక్, నక్షత్ర, శివకృష్ణ, బహుమతులు పొందారు...

# నేటి నుండి ఆషాఢమాసం ప్రారంభం



**జగిత్యాల టౌన్ ,జూన్ 25, ప్రజాజ్యోతి:** ఆషాఢమాసం గురించి పండితులు పూరణ బ్రహ్మ బ్రహ్మశ్రీ తీగుళ్ల విషశర్మ వివరిస్తూపూర్వాషాఢ నక్షత్రంలో కూడిన పౌర్ణమి ఉన్న నెలయే ఆషాఢ మాసం. ఇది సంవత్సరములో 4 వ మాసం. దీనిని శూన్య మాసమని కూడా అంటారు. వర్షఋతువు కూడా ఈ మాసంలోనే ప్రారంభమవుతుంది. పౌర్ణమినాడు చంద్రుడు ఉత్తరాషాఢ/పూర్వాషాఢ నక్షత్రాల సమీపంలోనికి వచ్చే నెల. ఉత్తరాయణ పుణ్యకాలం పూర్తయి సూర్యుడు మిథునరాశి నుంచి కర్కాటకరాశి లోనికి ప్రవేశిస్తాడు. దాంతో దక్షిణాయనం మొదలవుతుంది. ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు విష్ణువు పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజును గురుపౌర్ణమిగా వ్యవహరిస్తారు. ఈ మాసంలో చేసే స్నానం, దానం, జపం, పారాయణలు, విశేష ఫలితాన్నిస్తాయి. ఆషాఢంలో చేసే సముద్ర నదీ స్నానాలు ఎంతో ముక్తిదాయకాలు. ఆషాఢమాసంలో పాదరక్షలు, గొడుగు, ఉప్పు దానం చేయడం శుభకరం. ఆషాఢ మాసంలోనే దక్షిణాయనం ప్రారంభమవుతుంది. కర్కాటకంలోనికి సూర్యుడు ప్రవేశించడం తోనే దక్షిణాయనం ఆరంభమవుతుంది. అంటే సూర్యుడు ఈ రాశిలో ప్రవేశించినప్పటి నుంచి తిరిగి మకర రాశిలో ప్రవేశించే వరకు దక్షిణాయనం అంటారు. ఈ ఆయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణంగా సంచరిస్తాడు. దక్షిణాయనం పితృదేవతలకు ప్రీతికరమని కూడా చెప్పబడింది.వేదం ప్రకారం చూసినా 'అన్నం బహుకుర్వీత' అంటోంది. వ్యవసాయదారుని కృషికి అండగా భగవంతుని అనుగ్రహం తోడై వర్ష రూపంగా, ఎక్కువ పరిమాణంలో ధాన్యం పండి, ఎవరికీ జనులకి ఆకలి బాధ లేకుండా ఉండాలని పరమార్థం.ఈ శూన్యమాసంలో%' %'ఆషాఢ శుద్ధ విదియనాడు' పూరీ జగన్నాథ రథయాత్ర.ఆషాఢ శుద్ధ పంచమి 'స్కంధ పంచమి'గాఆషాఢ శుద్ధ షష్టి 'స్కంద వ్రతము – స్మృతి కౌస్తుభం' ఈనాడు వ్రతములో సుబ్రహ్మణ్యేశ్వరుని షోడపచారాలతో పూజ చేస్తారు. ఉపవాసం వుండాలి. జలం మాత్రమే పుచ్చుకోవాలి. కుమార స్వామిని దర్శించాలి.

ఆషాఢ శుద్ధ సప్తమి – మిత్రాఖ్య భాస్కర పూజ అని నీలమత పురణము. ద్వాదశ సప్తమీ వ్రతము. చతుర్వర్గచింతామణి.
ఆషాఢ శుద్ధ అష్టమి – మిహషఘ్ని పూజ, స్మృతి కౌస్తుభం
ఆషాఢ శుద్ధ నవమి – ఐంద్రదేవి పూజ
ఆషాఢ శుద్ధ దశమి – శాకవ్రత మహాలక్ష్మి వ్రతారంభము.
ఆషాఢ శుద్ధ దశమి.. మహాలక్ష్మి వ్రతం.

ఈ రోజును మహాలక్ష్మి వ్రతారంభంగా చెప్తారు. దధి వ్రతారంభం అంటారు. ఈనాడు మహాలక్ష్మి పూజ చేసి ఒక నెల ఆకుకూరలు తినటం మానేసి ఆకుకూరలు దానం చేయాలి. ఈ రోజును చాక్షుషమన్వం తరాది దినము అంటారు.ఈ మాసంలో జగన్నాథుని రథయాత్ర, స్కంద పంచమి, తొలి ఏకాదశి, గురు పౌర్ణమి లాంటి ప్రత్యేకమైన విశిష్ట పండుగలతో పాటుగా, 'దక్షిణాయనపుణ్యకాలం'కూడాప్రారంభమవుతుంది.శూన్యమాసం అంటే?జ్యోతిష్య శాస్త్ర ప్రకారం సూర్యుడు నవగ్రహాలకు రాజు. అసలు జ్యోతిషంలో ఒక్క గ్రహం రాశి మారటానికి ఒక్కో కాల వ్యవధి ఉంటుంది. అంటే రవికి నెల రోజులు.. ఇలా ప్రతి గ్రహానికి కొంత కాల పరిమితి వుంటుంది. అయితే ముఖ్యంగా సూర్యుడు నెలకి ఒక్కో రాశి చొప్పున (మేషాది మీనరాశులు) 12 రాశులలోనూ 12 నెలలు సంచరిస్తే.. సంవత్సర కాలం పూర్తవుతుంది.సూర్యుడు మేష రాశి ప్రవేశాన్ని జ్యోతిష పరిభాషలో 'మేష సంక్రమణం' అని, సూర్యుడు వృషభ రాశి ప్రవేశాన్ని జ్యోతిష పరిభాషలో 'వృషభ సంక్రమణం' అని, సూర్యుడు మిథున రాశి ప్రవేశాన్ని జ్యోతిష పరిభాషలో 'మిథున సంక్రమణం' అని, సూర్యుడు కర్కాటక రాశి ప్రవేశాన్ని జ్యోతిష పరిభాషలో 'కర్కాటక సంక్రమణం' అని... ఇలా ఏయే రాశుల్లో ప్రవేశిస్తే ఆయా సంక్రమణ కాలంగా చెబుతారు.ఈ మాసంలోనే త్రిమూర్తి స్వరూపుడైన గురువుని ఆరాధించే పర్వదినం గురు పూర్ణిమ కూడా. దీనినే వ్యాస పూర్ణిమ అని కూడా అంటారు. ఆషాఢ శుద్ధ విదియ నాడు పూరీ జగన్నాథ, బలభద్ర, సుభద్ర రథయాత్ర కన్నుల పండుగ గా జరుపుతారు. ఆషాఢ శుద్ధ పంచమి స్కంధ పంచమిగా చెప్తారు. సుబ్రమణ్యస్వామిని ఈ రోజు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఆషాఢ షష్ఠిని కుమార షష్ఠిగా జరుపుకొంటారు.ఆషాఢ సప్తమిని భాను సప్తమిగా చెప్పబడింది. ఉత్తరం నుంచి దక్షిణ దిశకు పయనిస్తున్న ప్రభాకరుడు 3 నెలలు తర్వాత మధ్యకు చేరుకుంటాడు. ఆ రోజున పగలు, రాత్రి, నిమిషం ఘడియ విఘడియల తేడా లేకుండా సరిసమానంగా ఉంటాయి.ఆషాఢ శుద్ధ ఏకాదశి ని తొలి ఏకాదశి అని శయన ఏకాదశి అని అంటారు. ఈ రోజు నుంచే చాతుర్మాస వ్రతం మొదలవుతుంది. దీనినే మతత్రయ ఏకాదశి అని అంటారు. ఆషాఢ మాసంలోనే తెలంగాణా ప్రాంతంలో సంప్రదాయబద్ధమైన బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారు. మహంకాళి అమ్మవారి కోసం తయారు చేసే భోజనాన్ని బోనంగా చెప్తారు. దీనిని అమ్మవారికి నివేదన చేసే పర్వదినాన్నే బోనాలు అంటారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం లో ఈ పండుగ అత్యంత వైభవం గా జరుపుకొంటారు. సమస్త జగత్తుకు కారణమైనటువంటి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. అన్నం, బెల్లం, పెరుగు, పసుపు నీళ్ళు, వేపాకులు ఈ బోనంలో ఉంటాయి.ఇక వ్యవసాయ పనులన్నీ ఈ మాసంలోనే రైతులు ప్రారంభిస్తారు. చైత్ర వైశాఖ మాసాలలో వ్యవసాయపు పనులు ఉండవు. కాబట్టే ఈ సమయంలోనే వివాహాది శుభముహూర్తాలు ఎక్కువగా ఉంటాయి. ఈ రోజుల్లో కొత్తగా పెళ్లి అయిన అబ్బాయి ఆరు నెలల కాలం అత్తా గారి ఇంట్లో ఉండే సంప్రదాయం ఉండేది. కష్టపడి వ్యవసాయపు పనులు చేయవలసిన యువకులు అత్తవారింట్లో కూర్చొని ఉంటే, సకాలంలో జరగాల్సిన పనులు జరగవు. వర్షాలకు తగినట్లుగా విత్తనాలు చల్లుకొనే రోజులు అవి. ఇప్పటి లాగ కాలువల ద్వారా నీరు లభించేది కాదు. సరైన సమయంలో విత్తనాలు చల్లక పోతే సంవత్సరమంతా దారిద్ర్యంతో బాధ పడవలసిందే. అందుకే కొత్త కోడలు పుట్టింట్లోనే ఉండాలి. అల్లుడు అత్తవారింటికి వెళ్ళకూడదు అనే నియమం విధించారు పెద్దలు. ఇంటి ధ్యాసతో పనులు సరిగా చేయరని ఆషాఢమాస నియమం పెట్టారు. అంతేకాకుండా, అనారోగ్య మాసం ఆషాఢం. కొత్త నీరు త్రాగటం వల్ల చలి జ్వరాలు, విరోచనాలు, తలనొప్పి మొదలైన వ్యాధులు వచ్చే సమయం, స్త్రీలు గర్భం ధరించడానికి మంచి సమయం కాదు, అనారోగ్య దినాలలోను అశుభ సమయాల లోను, గర్భధారణ జరిగితే ఉత్తమ సంతానం కలగదనే నమ్మకం కూడా ఉంది. ఇన్ని కారణాల వల్ల ఆషాఢమాసాన్ని కొన్ని పనులకు నిషిద్ధం చేశారు మన పెద్దలు అని వివరించారు.

# జర్నలిస్ట్ లపై దాడి చేయడం హేయామైనా చర్య

**- భౌతిక దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి -బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్**

**కొత్తగూడ జూన్ 25 ప్రజాజ్యోతి:** మంత్రి సీతక్క నియోజకవర్గ పరిధిలో ని తాద్వాయి లో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు ఆధారాలతో వార్తను ప్రచురించిన విలేకరిపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం పిరికిపంద చర్య అని బిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ అన్నారు. సమాజం లో బాధ్యతయుతంగా ప్రజలపక్షాన నిరంతరం పని చేస్తున్నా పత్రిక విలేకరులపై భౌతిక దాడులు చేయడం సరైంది కాదని అన్నారు.

మంత్రి గా వున్నా సీతక్క ఘటన పై ఎందుకు స్పందించలేదని ఆరోపించారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ట్రాక్టర్స్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక



**వీణవంక జూన్ 25:(ప్రజాజ్యోతి):** వీణవంక మండలంలోని కొండపాక గ్రామంలో ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఈదునూరి పైడి కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కాబట్టి ట్రాక్టర్ యూనియన్ సభ్యులందరూ రెండోసారి కూడా ఎన్నుకున్నందున వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ ఎలాంటి సమస్యలైనా ముందుండి పరిష్కరిస్తానని వారికి పైడి కుమార్ మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పైడి కుమార్ తో పాటు వైస్ ప్రెసిడెంట్ కొలుగూరి నరసయ్య సభ్యులు అడిగోప్పల సంపత్ సోరుపాక రమేష్ కాసర్ల బుచ్చయ్య నల్లగాషా శ్రీనివాస్ యాదవ్ మిగతా సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణ పై విద్యార్థులకు అవగాహన





**కోనరావుపేట: జూన్.25(ప్రజా జ్యోతి):** డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు యువత మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి సూచించారు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలను డ్రగ్స్ వాడితే వచ్చే అనర్ధాలను వివరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ తీసుకోవడం వలన యువత జీవితం విచ్ఛిన్నం అవుతుందని అన్నారు అనంతరం విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన పోటీలను నిర్వహించారు ఇందులో ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయునికి డాక్టరేట్



**జగిత్యాల టౌన్, జూన్25,ప్రజాజ్యోతి:** ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్ లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినారు అనంతుల రవీందర్ డాక్టరేట్ పొందిన సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అభినందించారు

## సోదా పరామర్శ.



**పరకాల, జూన్ 25, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్ తల్లి వీరమ్మ మంగళవారం మృతిచెందగా బుధవారం రోజు పరకాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ పార్థివదేహానికి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకురాజు, నాయకులు బొచ్చు జెమిని పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య - విద్యాశాఖ అధికారి భోజన్న

**స్టేషన్ ఘనపూర్, జూన్ 25 ( ప్రజాజ్యోతి) :-** మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల రాఘవాపూర్, ప్రాథమికోన్నత పాఠశాల పామునూర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల స్టేషన ఘనపూర్ లను బుధవారం జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల పాముసూరు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుమారస్వామి తన ముగ్గురు పిల్లలను తను విద్య నేర్పే ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసినారని తెలుసుకొని వారిని శాలువాతో సత్కరించి,అందరూ ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. తదనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంని సందర్శించి, విద్యార్థినిలతో నేలపై కూర్చొని మధ్యాహ్నం భోజనాన్ని తీసుకొని విద్యార్థినులకు పాఠశాల మౌలిక వసతులలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి



తీసుకురావాలని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల స్టేషన్ ఘనపూర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందంతో సమావేశం నిర్వహించి గురువులంటే తనకి ఎనలేని గౌరవం అని గురువుల వద్ద విద్య నేర్చుకోవడం వల్లనే ఈరోజు నేను ఈ స్థాయిలో ఉన్నానని ఎంత పెద్ద స్థాయిలో ఉన్నాగాని గురువులను ఏనాడు మర్చిపోనని పేర్కొన్నారు.

# ఖాకిలకే రక్షణ కరువా..?

**- మద్యం మత్తులో ఇద్దరు యువకులు కానిస్టేబుల్ పై దాడి**

**- లా అండ్ ఆర్డర్ పై యువతకి అవగాహన ఉందా..? లేదా..?**

**మల్లాపూర్ జూన్ 25,(ప్రజాజ్యోతి):** ఖాకిలకు రక్షణ కరువైంది అనే విధంగా ఆదివారం మండలంలో జరిగిన ఓ ఘటన ఆలస్యంగా వెలుగు వచ్చింది. విధినిర్వానాలో భాగంగా మండలంలోని రాఘవపేట గ్రామంలో విధులు నిర్వతీస్తున్న ఓ కానిస్టేబుల్ పై మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు దాడి చేశారు. ఈ మేరకు మండలంలో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ పై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు మల్లాపూర్ ఎస్సై కే.రాజు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. ఈనెల 22న సాయంత్రం రాఘవపేట గ్రామంలోని వైకుంఠధామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 18సి 2506 నెంబర్ గల డిస్కవరీ వాహనం పై ఖానాపూర్ మండల కేంద్రనికి చెందిన ఇద్దరు వ్యక్తులు సింగ్ కళ్యాణ్(24) అనే వ్యక్తిని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయగా 114 రావడంతో ఆన్లైన్ చేస్తున్న క్రమంలో ఆన్లైన్ చేస్తే నీ సంగతి చూస్తా అని కానిస్టేబుల్ ని బెదిరించగా అదే ద్విచక్ర వాహనంపై వెనకాల ఉన్న బుర్ర ప్రవీణ్ కుమార్(33) నువ్వు ఎలా ఆన్లైన్ చేస్తావని బెదిరించి కానిస్టేబుల్ యూనిఫామ్ని చింపేసి కానిస్టేబుల్ పై దాడి చేశారు. విధి నిర్వహణలో పనిచేస్తున్న ఖాకీలపై మద్యం మత్తులో దాడి జరిపిన ఇద్దరు వ్యక్తులని మల్లాపూర్ ఎస్సై రాజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం మత్తులో ఉన్నారని, విధి నిర్వహణలో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ పై దురుసుగా ప్రవర్తించి



కానిస్టేబుల్ యూనిఫామ్ ని చింపేసి కానిస్టేబుల్ పై దాడి జరిపిన ఇద్దరు యువకులని రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఖాకీలపై జరిగిన ఈ ఘటన మండలంలో చర్చ నియాంశంగా మారింది. మద్యం మత్తులో యువకులు మతిభ్రమించి ప్రవర్తిస్తున్నారా లేక లా అండ్ ఆర్డర్ పై సరైన అవగాహన లేక ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయా అనే ప్రశ్నలు మండలంలో చర్చ నీయాంశంగా మారాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా లా అండ్ ఆర్డర్ పై అవగాహన కల్పిస్తూ ఖాకీలపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఎంతైనా ఉంది అనే మాటలు మండల ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకున్నారు.

# పాత్రికేయునిపై దాడిని ఖండించిన వాజేడు మండల జర్నలిస్టులు



**వాజేడు, జూన్ 25, (ప్రజాజ్యోతి):** తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేఖరి చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి పై కొంతమంది దుండగులు చేసిన దాడి ఘటనను బుధవారం వాజేడు మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. అనంతరం బీఆర్ఎస్ వాజేడు మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి ఈ సంఘటనను ఖండిస్తూ జర్నలిస్టులకు మద్దతు తెలిపి విలేకరిపై జరిగిన దాడి దురదృష్టకరమని, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులపై రాజకీయ పార్టీ ముసుగులో ఉన్న రౌడీల దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న పాత్రికేయుల పై దాడులను ప్రభుత్వం వెంటనే ఖండించి తగు చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయులపై దాడులను నివారించేందుకు ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనను ఖండిస్తూ వాజేడు ఎస్సై జక్కుల సతీష్, తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు.

# హత్య కేసులో ఏడుగురు నిందితులకు జీవిత ఖైదు

**- తీర్పునువెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి**

**-నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల,జూన్ 25, (ప్రజాజ్యోతి):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్య కేసులో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి బుధవారం రోజున కీలక తీర్పును వెలువరించారు. ఈ కేసులో మొత్తం ఏడుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.**కేసు వివరాలు ఇలా ఉన్నాయి:**దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులైన ఏ1 నుండి ఏ7 వరకు, మృతుడు పడాల రాజారెడ్డి, గాయపడిన పడాల చిన్న రాజారెడ్డి అందరూ ఒకే గ్రామానికి చెందిన మున్నూరుకాపు కులస్థులు. 2021, జూన్ 15వ తేదీ రాత్రి సుమారు 9:40 గంటలకు ఒక వివాహ కార్యక్రమం సందర్భంగా జరిగిన వాగ్వాదం ఈ దారుణ ఘటనకు దారితీసింది. ఏ1 సుంకే రమేష్ తన పరువుకు భంగం కలిగిందని భావించి, పడాల రాజారెడ్డిని చంపాలని నిర్ణయించుకున్నాడు. అతని కుటుంబ సభ్యులైన ఏ2 నుండి ఏ7 వరకు ఉన్న నిందితులు కూడా ఈ దాడిలో పాలుపంచుకున్నారు. ఏ1 సుంకే రమేష్, ఏ2 సుంకే రాజు పార, కర్రలతో పడాల రాజారెడ్డిపై దాడికి పాల్పడగా, మిగిలిన నిందితులు ఏ3 నుండి ఏ7 వరకు వారిని రెచ్చగొట్టి, దాడికి సహకరించారు. ఈ ఘటనలో తొలుత నిందితులు చంపాలనే ఉద్దేశ్యంతో పడాల రాజారెడ్డిపై దాడి చేశారు. అక్కడే ఉన్న పడాల రాజారెడ్డి తమ్ముడు పడాల చిన్న రాజారెడ్డి ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా, అతనిపై కూడా విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వారిని వెంటనే మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్కు తరలిస్తుండగా, మార్గమధ్యలో ఆర్మూర్ వద్ద అదే రోజు రాత్రి 11:55 గంటలకు పడాల రాజారెడ్డి మరణించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచగా బుధవారం రోజు జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి ఏడుగురు నిందితులకు జీవిత ఖైదీతో పాటు జరిమానాలు విధించారు. నిందితుల వివరాలు:ఠ( ఏ1 - సుంకే రమేష్, ఏ2 - సుంకే రాజు, ఏ3 - సుంకే రంజిత్, ఏ4 - సుంకే సురేష్ ,ఏ5 - సుంకే లక్ష్మి, ఏ6 - సుంకే రాజేశ్వరి, ఏ7 - సుంకే దశరథ్) వీరందరూ ఇబ్రహీంపట్నం గ్రామం, మండలం వాసులు. ఏ1 నుండి ఏ6 వరకు ఉన్న నిందితులకు ఒక్కొక్కరికి రూ. 3500/- చొప్పున జరిమానా, ఏ7కు రూ. 4000/- జరిమానా విధించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పీ సూచించారు. ఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. మల్లికార్జున్ , దర్యాప్తు అధికారులు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. వెంకట్రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. శ్రీను,ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ టీ. రంజిత్, సీఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్, లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇమ్యునైజేషన్ వ్యాక్సిన్లతో ఎంతో ఉపయోగం

**- డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**

**వరంగల్ సిటీ, జూన్ 25(ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ బుధవారం నగరంలోని మండిబజార్ నిజాంపూర్ ఆరోగ్య ఉపకేంద్రములో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాచ్ అప్ ఇమ్యునైజేషన్ సెషన్స్ , స్టాప్ డయేరియా క్యాంపెనియన్ ను పర్యవేక్షించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇమ్యునైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో, కామెర్లు, కంఠసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించారు.